
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 18-03-2026 సంపుటి : 1 సంచిక : 186 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

## ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం



- ఆమేరకు తెలంగాణ బడ్జెట్ రూపకల్పన
- 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోంది
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి

## శ్రీశైలంలో ఉగాది ఉత్సవాలు

### యాగప్రవేశంతో ప్రారంభం



ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఉగాది మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం ఆలయ యాగశాలలో అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల ప్రవేశంతో ఉగాది మహోత్సవాలకు ఆలయ ఈవో శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు. నేటి సాయంత్రం స్వామి, అమ్మవారికి భృంగి వాహన సేవ ఘనంగా నిర్వహించనున్నారు.

## ఎల్పీజీ సరఫరాకు ఇబ్బందులు లేవు.. ప్రజలు ఆందోళన చెందకుండా చర్యలు చేపట్టండి..

గ్యాస్ సరఫరా పై ప్రజలు ఆందోళన కు గురవ్వకుండా చర్యలు తీసుకోవలన్నారు సీఎం చంద్రబాబు... ఆర్టీజీఎస్ నుంచి రాష్ట్రంలో గ్యాస్ సరఫరా అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.. సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.




పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరాకు ఇబ్బందులు లేవని.. ఆస్పత్రులకు, హాస్టళ్లు, దేవాలయాలకు ఎలాంటి కొరతా లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు సీఎం చంద్రబాబు. ఈకేవైసీ, ఓటీపీల ద్వారా గ్యాస్ సిలిండర్ల డైవర్షన్ లేకుండా, ప్రజలు ప్యానిక్ కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో మరింతగా గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ విస్తరించే అంశంపై దృష్టిసారించాలన్నారు. సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం సుమారు 14 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నాయని తెలిపారు. త్వరలోనే మరికొన్ని మెట్రిక్ టన్నుల గ్యాస్ అందుబాటులోకి రానుందని చెప్పారు. అందువల్ల రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని స్పష్టం చేశారు. ఆస్పత్రులు, హాస్టళ్లు, దేవాలయాలు వంటి ముఖ్య సంస్థలకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## భారత్‌కు చేరుకున్న ఎల్పీజీ ట్యాంకర్ 'శివాలిక్'..

### రేపు 'జగ్ లాడ్కీ' రాక!




## 18న జూన్ నెల శ్రీవారి ఆర్జిత సేవల టికెట్ల విడుదల




## ఉద్యోగాల కల్పనే సింగిల్ ఎజెండాగా ఉండాలి



రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే మన ఏకైక లక్ష్యం కావాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంగళగిరి సమీపంలోని చినకాకానిలో మయూరి టెక్ పార్క్ భవనంలో ఏర్పాటుచేసిన ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వం ఏపీఈడీబీని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం 20 నెలల కాలంలోనే పెద్దఎత్తున పెట్టుబడులు సాధించిందని లోకేశ్ అన్నారు. దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని చెప్పారు. గూగుల్, ఆర్సెలార్ మిత్తల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీని ఎంచుకున్నాయన్నారు. ఇప్పుడు వేగాన్ని మరింత పెంచాల్సిన అవసరముందని చెప్పారు. ఉద్యోగాల కల్పనే సింగిల్ ఎజెండాగా ఉండాలని మంత్రి సూచించారు. నూతన పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రాజెక్టుల గ్రౌండింగ్ మన ప్రధాన లక్ష్యం కావాలని దిశానిర్దేశం చేశారు.

## నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు



హైదరాబాద్: ప్రముఖ రచయిత, 'నాగేటి సాల్లల్ల నా తెలంగాణ' అంటూ తెలంగాణ ఆత్మను పలకరించిన అక్షర యోధుడు నందిని సిధారెడ్డిని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించింది. ఆయన రాసిన అనిమేష కవితా సంపుటికి ఈ పురస్కారం లభించింది. కరోనా కాలంలోని సామాజిక పరిస్థితులే ఇతివృత్తంగా దీన్ని రచించారు. నందిని సిధారెడ్డి తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్‌గానూ పని చేశారు. తెలంగాణ సంస్కృతిని, అస్తిత్వాన్ని తన కలం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పారు. మంజీరా రచయితల సంఘం స్థాపించి.. తెలుగు సాహిత్యానికే వన్నె తెచ్చారు. తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను, ఆవశ్యకతను తన శక్తిమంతమైన పాటల ద్వారా చాటూతూ.. తెలంగాణ ఉద్యమానికి ఓ గొప్ప ఊపునిచ్చారు.

## ఇరాన్‌పై దాడులకు మోదీ పర్యటనకు ఏ సంబంధం లేదు: ఇజ్రాయెల్ రాయబారి



ఇరాన్‌పై దాడులకు ప్రధాని మోదీ పర్యటనకు మధ్య ఎలాంటి సంబంధం లేదని భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రువెన్ అజార్ వెల్లడించారు. ఈ దాడులు, మోదీ పర్యటనకు లింక్ చేస్తూ జరుగుతోన్న చర్చను తోసిపుచ్చారు. ఈ మేరకు సోమవారం జాతీయ వార్తా ఏజెన్సీతో మాట్లాడారు."ప్రధాని మోదీ పర్యటనకు ముందే మా ప్రాంతంలో పరిస్థితులు అస్థిరంగా ఉన్న సంగతి తెలిసిందే. మోదీ వెళ్లిన 2 రోజుల తర్వాత ఈ ఆపరేషన్ చేపట్టేందుకు మాకు అవకాశం లభించింది" అని అజార్ పేర్కొన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత ఫిబ్రవరి 25-26 తేదీల్లో భారత ప్రధాని ఇజ్రాయెల్‌లో పర్యటించారు. ఆ సందర్భంగా బెంజమిన్ నెతన్యాహుతో పలు అంశాలపై చర్చలు జరిపారు. ఆ తర్వాత రెండు రోజులకు ఫిబ్రవరి 28న ఇజ్రాయెల్-అమెరికా సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన సంగతి తెలిసిందే.

**హర్మూజ్ వద్దకు రండి: ట్రంప్ పిలుపు.. రాలేమన్న మిత్రులు**

ఈ పరిణామాలపై ఇటీవల కాంగ్రెస్ విమర్శలు చేసింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల పెరుగుదలకు భారత్ మద్దతు ఉందన్న భావన ప్రధాని పర్యటన కలిగిస్తోందని హస్తం పార్టీ నేత సల్మాన్ ఖుర్షీద్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.


**నెతన్యాహు జీవించే ఉన్నారు..**

నెతన్యాహు ప్రాణాలు కోల్పోయారంటూ నెట్టింట్లో ప్రచారం జరుగుతోంది. దానిని అజార్ తోసిపుచ్చారు. తమ ప్రధాని జీవించే ఉన్నారని వెల్లడించారు. ఆయన ఒక కాఫీ షాప్‌నకు వెళ్లిన వీడియో ఏఐది కాదని, నిజమైనదేనని తెలిపారు. ఈ యుద్ధం వేళ పెద్దఎత్తున అసత్య ప్రచారం చక్కర్లు కొడుతోందన్నారు.

**అలీ ఖమేనీ విమానం ధ్వంసం: ఇజ్రాయెల్ వెల్లడి**

ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. నిన్న రాత్రి మెహ్రాబాద్ ఎయిర్‌పోర్ట్‌పై జరిగిన దాడిలో మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖమేనీకి చెందిన వ్యక్తిగత విమానం ధ్వంసమైనట్లు నెతన్యాహు సేనలు వెల్లడించాయి.

# పాఠశాలలు బాధ్యతలు మరిస్తే సహించేది లేదు









**- విధుల్లో లోపాలు, శానిటేషన్ పై ఎమ్మెల్యే ఆగ్రహం**

**- మోడల్ స్కూల్లో శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి ఆకస్మికంగా తనిఖీ**

**కనిగిరి : ప్రజలకి చేరువ**

విద్యార్థులు తమ జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేసినప్పుడే ఉన్నతమైన భవిష్యత్తును అందుకోగలరని కనిగిరి ఎమ్మెల్యే మరియు ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం కనిగిరి పట్టణంలోని మోడల్ స్కూల్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించి, అక్కడి విద్యాబోధన మరియు సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం మరియు తరగతి గదుల్లో అపరిశుభ్రత నెలకొనడం, చెత్త పేరుకుపోవడం పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శానిటేషన్ సిబ్బంది విధుల్లో చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని గమనించిన ఎమ్మెల్యే, ఒకరి స్థానంలో మరొకరు విధులు నిర్వహించడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**- విద్యార్థుల సమస్యల పరిష్కారానికి హామీ**

తనిఖీలో భాగంగా ఎమ్మెల్యే విద్యార్థులతో నేరుగా ముచ్చటించి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సమయం ముగిసిన అనంతరం కొత్తపాలెం వరకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు కోరగా, విద్యార్థినులు తమ టాయిలెట్లలో నాప్‌కిన్ బర్న్ మెషిన్లు పనిచేయడం లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పాఠశాలలో ఆర్‌ఓ ప్లాంట్ లేకపోవడం వల్ల తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను వివరించగా, త్వరలోనే సొంత నిధులతో లేదా ప్రభుత్వ సహకారంతో ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే పాఠశాలలో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు అవసరమని ఉపాధ్యాయులు కోరగా, ఆ దిశగా తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

**- మధ్యాహ్న భోజన నాణ్యతపై ప్రత్యేక నిఘా.......**

అనంతరం 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' అమలు తీరును పరిశీలించిన ఎమ్మెల్యే, విద్యార్థులకు అందించే ఆహార విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన భోజనం అందించాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని నిర్వాహకులను హెచ్చరించారు. విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మండల పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి, సైకం మాలకొండారెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ పద్మావతి మరియు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యాశాఖ ఆదేశాల మేరకు పౌష్టికాహార తనిఖీ

**పామూరు : ప్రజలకి చేరువ**



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు, కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి సూచనల ప్రకారం పామూరు మండలం రావిగుంటపల్లి గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలను స్థానిక నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, ఆహార నాణ్యతపై సిబ్బందికి మరియు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.


?ప్రభుత్వం నిర్దేశించిన రోజువారీ మెనూ ప్రకారం విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, ఇందులో ఎటువంటి అలసత్వం వహించకూడదని వారు స్పష్టం చేశారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విద్యా సంస్థల్లో విద్యార్థుల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, పౌష్టికాహారం అందించడంలో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని కోరారు.?ఈ కార్యక్రమంలో కనిగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, రావిగుంటపల్లి తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు, పార్టీ నాయకులు గుర్రంకొండ వెంకట్రావు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లతో MLA ఇంటూరి భేటీ









**కందుకూరు : ప్రజలకి చేరువ**

ప్రకాశం కలెక్టర్ పి.రాజాబాబు , జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి తో... కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు భేటీ అయ్యారు. కందుకూరు నియోజకవర్గంలో రెవెన్యూ సిబ్బంది తగినంతమంది లేరని, వీఆర్వో సహా పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎమ్మెల్యే వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఆ కారణంగా రెవిన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని చెప్పారు. ముఖ్యంగా భూములకు సంబంధించి అనేక ఫైల్స్ పెండింగ్ లో ఉన్నాయని వివరించారు. వీలైనంత త్వరగా రెవిన్యూ శాఖలో ఖాళీలు భర్తీచేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరారు. ఇంకా నియోజవర్గంలో పలు అభివృద్ధి పనుల గురించి వారితో చర్చించారు. కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ కూడా చర్చల్లో పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

**వలేటివారిపాలెం : ప్రజలకి చేరువ**





కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం మండలం మహిళా దినోత్సవం 20 రోజుల కార్యక్రమంలో భాగంగా చుండి అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడీ వర్కర్ జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే సునీత ఏఎన్ఎం లావణ్య సచివాలయం సిబ్బంది జ్యోత్స్న, సుప్రజ అతిథులుగా పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ లబ్ధిదారులందరూ అంగన్వాడి సెంటర్లో లభించే సేవలు అందరూ వినియోగించుకోవాలని,బాల్య వివాహాల వలన కలిగే నష్టాలు అనర్ధాల గురించి వివరించారు బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఎక్కడైనా జరుగుతున్నాయని తెలిస్తే వెంటనే సంబంధిత అంగన్వాడీ కార్యకర్తలకు సమాచారం ఇవ్వాలని అమ్మాయికి 18 సంవత్సరాల నిండకుండా అబ్బాయికి 21 సంవత్సరం నిండకుండా వివాహం చేయకూడదని అవగాహన కల్పించడం జరిగినది. ఏఎన్ఎం లావణ్య మాట్లాడుతూ సర్వికల్ క్యాన్సర్ నివారణ కోసం హెచ్ పి వి వాక్సిన్ ఎలిజిబుల్ ఉన్న సంబంధిత బాలికల తల్లిదండ్రులు వ్యాక్సిన్ వేయించాలని భవిష్యత్తులో సర్వికల్ క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చునని తెలియజేయడం జరిగినది. అనంతరం జ్యోత్స్న, సుప్రజ మాట్లాడుతూ అందరూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత కలిగి ఉండాలని బాల్యవివాహాలు జరగకుండా చూడాలని తెలియజేయడం జరిగినది అంగన్వాడి కార్యకర్త చేతుల పరిశుభ్రత సరియైన పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ సునీత ఏఎన్ఎం లావణ్య యం ఎల్ హెచ్ పీ శిరీష, ఆశ అంగన్వాడి వర్కర్స్ జ్యోతి, రాజ్యలక్ష్మి అంగన్వాడి హెల్పర్ గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.

# పిసి పల్లిలో 'రైతన్నా మీ కోసం' కార్యక్రమం





**- రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం**

**పెద్ద చెర్లోపల్లి : ప్రజలకి చేరువ**

మండల కేంద్రంలో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు 'రైతన్నా మీ కోసం' కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిసి పల్లి పంచాయతీ పరిధిలోని పలువురు రైతులను స్థానిక నాయకులు, అధికారులు కలిసి ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ?ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, సాగును లాభసాటిగా మార్చేందుకు అనేక పథకాలను ప్రవేశపెట్టిందని ఈ సందర్భంగా వారు రైతులకు వివరించారు. ముఖ్యంగా రైతులు సాంప్రదాయ పద్ధతుల్లోనే కాకుండా, ఆధునిక మెళకువలు పాటిస్తూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించాలని పిలుపునిచ్చారు. సాగులో ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేసుకునేందుకు మరియు ప్రభుత్వం అందించే సబ్సిడీలు, విత్తనాలు, ఎరువుల వివరాల కోసం ఎప్పటికప్పుడు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించి వారి సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు.?ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య, మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ పులి ప్రతాపరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు కంచర్ల వెంగయ్య, ప్రధాన కార్యదర్శి మూలే సత్తిరెడ్డి పాల్గొని రైతులతో ముఖాముఖి మాట్లాడారు. వ్యవసాయ అధికారుల సమక్షంలో జరిగిన ఈ చర్చాగోష్టిలో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సురేష్, ఎబినేజర్, గురవయ్య, ప్రసాద్, ప్రభు మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

**వలేటివారిపాలెం : ప్రజలకి చేరువ**

కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం మండలం మహిళా దినోత్సవం 20 రోజుల కార్యక్రమంలో భాగంగా చుండి అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడీ వర్కర్ జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే సునీత ఏఎన్ఎం లావణ్య సచివాలయం సిబ్బంది జ్యోత్స్న, సుప్రజ అతిథులుగా పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ లబ్ధిదారులందరూ అంగన్వాడి సెంటర్లో లభించే సేవలు అందరూ వినియోగించుకోవాలని,బాల్య వివాహాల వలన కలిగే నష్టాలు అనర్ధాల గురించి వివరించారు బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఎక్కడైనా జరుగుతున్నాయని తెలిస్తే వెంటనే సంబంధిత అంగన్వాడీ కార్యకర్తలకు సమాచారం ఇవ్వాలని అమ్మాయికి 18 సంవత్సరాల నిండకుండా అబ్బాయికి 21 సంవత్సరం నిండకుండా వివాహం చేయకూడదని అవగాహన కల్పించడం జరిగినది. ఏఎన్ఎం లావణ్య మాట్లాడుతూ సర్వికల్ క్యాన్సర్ నివారణ కోసం హెచ్ పి వి వాక్సిన్ ఎలిజిబుల్ ఉన్న సంబంధిత బాలికల తల్లిదండ్రులు వ్యాక్సిన్ వేయించాలని భవిష్యత్తులో సర్వికల్ క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చునని తెలియజేయడం జరిగినది. అనంతరం జ్యోత్స్న, సుప్రజ మాట్లాడుతూ అందరూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత కలిగి ఉండాలని బాల్యవివాహాలు జరగకుండా చూడాలని తెలియజేయడం జరిగినది అంగన్వాడి కార్యకర్త చేతుల పరిశుభ్రత సరియైన పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ సునీత ఏఎన్ఎం లావణ్య యం ఎల్ హెచ్ పీ శిరీష, ఆశ అంగన్వాడి వర్కర్స్ జ్యోతి, రాజ్యలక్ష్మి అంగన్వాడి హెల్పర్ గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.

# మాచవరం హైస్కూల్ లో ఎమ్మెల్యే ఇంటూరి ఆకస్మిక తనిఖీ

- వసతులు పరిశీలించిన నాగేశ్వరరావు
- మెనూ సక్రమంగా పాటించాలని ఉపాధ్యాయులకు సూచన





**కందుకూరు : ప్రజలకి చేరువ**
కందుకూరు మండలం మాచవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వసతులు, సౌకర్యాలు నిశితంగా పరిశీలించారు. మినరల్ వాటర్ ప్లాంట్ సామర్థ్యం, మెనూ అమలు, బియ్యం ఇతర స్టాక్ వివరాలను గమనించారు. అలాగే విద్యార్థులతో మాట్లాడి, మధ్యాహ్న భోజనం సక్రమంగా పెడుతున్నారా లేదా, రుచి మరియు నాణ్యత ఎలా ఉంటుంది అని అడిగి తెలుసుకున్నారు. నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. పరీక్షలు బాగా రాస్తున్నారా అని అడుగుతూ వారికి ఆల్ ద బెస్ట్ చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరావు ఇన్చార్జ్ హెచ్ఎం మరియు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ మెనూ సక్రమంగా అమలు చేయాలని సూచించారు. పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. అలాగే స్కూల్ భవనం స్లాబ్ అక్కడక్కడా దెబ్బతిని ఉండడాన్ని ఎమ్మెల్యే గమనించి, వెంటనే పరమతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కందుకూరు మండల టిడిపి మాజీ అధ్యక్షులు నార్నే రోశయ్య, స్థానిక నాయకులు చిరంజీవి రెడ్డి ఉన్నారు.

# సేవా కార్యక్రమంలో బోయిన రాయుడు

**చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ**



మండల కేంద్రంలోని చంద్రశేఖరపురం రామాలయం వీధిలో కొట్టుడు బోరింగ్ చెడిపోవడంతో నెలకొన్న నీటి సమస్యకు టిడిపి యువనేత బోయిన రాయుడు చొరవతో పరిష్కారం లభించింది. బోరింగ్ చెడిపోవడంతో పైపులు లాగడానికి మనుషులు దొరకక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న బోయిన రాయుడు వెంటనే స్పందించి సిఎస్పురం పంచాయతీ సెక్రెటరీ శ్రీహరితో మాట్లాడి, మెకానిక్ లింగయ్యను తీసుకువెళ్లారు. అనంతరం స్నేహితులను పిలిపించుకొని వారి సహకారంతో పైపులను లాగించి బోరింగ్ మరమ్మత్తు పనులు చేపట్టించి సమస్యను పరిష్కరించారు.ఈ సందర్భంగా బోయిన రాయుడు మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే గుర్తించి స్పందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. రామాలయం వీధి ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని తెలిసిన వెంటనే రిపేరు చేయించినట్లు తెలిపారు బోరింగ్ రిపేరు పూర్తయి నీటి సమస్య తీరడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, బోయిన రాయుడు సేవా కార్యక్రమాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో తోట పవన్, చిందే సాయి, గ్రంధి సాయి, మెకానిక్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# సీఎం సందేశాన్ని రైతులకు చదివి వినిపించిన మండల వ్యవసాయాధికారి పి మధుబాబు





**చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ**
మండలంలోని రెడ్డిగారికొత్తపల్లి గ్రామంలో మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయాధికారి పి. మధుబాబు గ్రామంలో ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు సందేశాన్ని రైతులకు, ప్రజలకు వినిపించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఎలినినో ప్రభావం వల్ల వర్షపాతం లోపాలు ఏర్పడే అవకాశాలు, పశ్చిమ ఆసియా ప్రాంతంలో జరుగుతున్న యుద్ధాల ప్రభావం వ్యవసాయ రంగంపై పడే అవకాశాల గురించి వివరించారు.అదేవిధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు పథకాల గురించి తెలియజేస్తూ రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించుటకు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు ఈ కార్యక్రమంలో చావా చంద్రశేఖర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు

# నేడు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రేపటి పర్యటన వివరాలు

రంజాన్ తోఫా పంపిణీ మరియు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం



**కందుకూరు : ప్రజలకి చేరువ**
నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు పట్టణంలోని పలు సేవా మరియు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఎమ్మెల్యే గారు ముందుగా ఉదయం 10 గంటలకు కందుకూరు పట్టణంలోని పోతురాజుమిట్ట వద్ద గల షాదీఖానాకు చేరుకుంటారు. అక్కడ మొబైల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు షేక్ సలాం ఆధ్వర్యంలో నిర్వహించనున్న రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, ముస్లిం సోదరులకు తోఫాలను అందజేస్తారు.?అనంతరం ఉదయం 11 గంటలకు కందుకూరు ఆర్టీసీ (=ఐజ) డిపోలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు పాల్గొంటారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరడమైనది.

# ముస్లిం సోదరుల సౌకర్యార్థం ముందస్తు చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి





**కనిగిరి : ప్రజలకి చేరువ**
పవిత్ర రంజాన్ మాసం ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో, ముస్లిం సోదరులు ఈద్ ఉల్ ఫిత్ర్ ప్రార్థనలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించుకోవాలనే సంకల్పంతో కనిగిరి శాసనసభ్యులు మరియు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. ఇందులో భాగంగా ఆయన కనిగిరి పట్టణంలోని స్థానిక ముస్లిం ఖబరాస్తాన్ మరియు ఈద్గాలను స్వయంగా సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు.?ఈ పర్యటనలో ఆయన ఈద్గా పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రార్థనలకు వచ్చే వేలాది మందికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సౌకర్యం కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రార్థనల సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పోలీసు యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.?ముస్లిం సోదరులతో మాట్లాడిన ఎమ్మెల్యే, పండుగ వేడుకలను ఎంతో వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వం మరియు యంత్రాంగం తరపున అన్ని విధాలా సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు. డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి గారు చూపిన ఈ చొరవపై స్థానిక ముస్లిం సమాజం హర్షం వ్యక్తం చేసింది.

# గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలను సాధించాలి

- ఎంఈఓ రాజాల కొండారెడ్డి

**చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ**



మండలంలోని ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో గ్యారంటీడ్ లక్ష్యాలను తప్పనిసరిగా సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రం సి.ఎస్.పురం లోని ప్రాథమిక పాఠశాల లను ఆయన సందర్శించి ఎఫ్ఎల్ఎన్ అమలు విధానాన్ని సమీక్షించారు.ఈ సందర్భంగా తరగతి గదుల్లో బోధన తీరును పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తేనే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది పడుతుందని పేర్కొన్నారు.ఎఫ్ఎల్ఎన్ అమల్లో భాగంగా బుధవారం మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని, శనివారం క్లస్టర్ స్థాయిలో, ఈ నెల 24వ తేదీన మండల స్థాయిలో ప్రతిభా సామర్థ్య పరీక్షలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల, జిల్లా స్థాయి విజేతలకు సర్టిఫికెట్లు మరియు మెమోంటోలు అందజేయనున్నట్లు తెలిపారు ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో నిర్వహించి నూరు శాతం నమోదు నిలకడ సాధించాలని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు సూచించారు

# ప్రజా సమస్యలు సత్వర పరిష్కామే లక్ష్యం...

- శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గారు






**గిద్దలూరు : ప్రజలకి చేరువ**
గిద్దలూరు నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని సత్వరమే పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. గిద్దలూరు పట్టణం తెలుగుదేశంపార్టీ కార్యలయం లో సోమవారం నాడు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజల వద్ద నుండి ఆయన స్వయంగా వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ప్రధానంగా తల్లికి వందనం, పెన్షన్లు, ఇండ్ల స్థలాలు, భూ సంబంధిత సమస్యలపై ప్రజలు శాసనసభ్యులు కు విన్నవించుకున్నారు. అర్జీలు స్వీకరించిన వెంటనే శాసనసభ్యులు సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ప్రజలు సమర్పించిన వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమిని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను స్వయంగా పర్యవేక్షించిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి

**కనిగిరి : ప్రజలకి చేరువ**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులను కనిగిరి శాసనసభ్యులు మరియు ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. విగ్రహ ప్రతిష్ఠాపన పనులు జరుగుతున్న తీరును ఆయన దగ్గరుండి పరిశీలించి, నిర్మాణంలో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలపై అధికారులకు మరియు సంబంధిత సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహనీయుడు అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, ఆయన గౌరవార్థం ఈ విగ్రహాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. పనుల్లో ఎక్కడా జాప్యం జరగకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. నియోజకవర్గ ప్రజలందరూ గర్వించేలా ఈ విగ్రహం మరియు దాని పరిసరాల అభివృద్ధి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆస్తి పన్ను చెల్లింపుదారులకు బంపర్ ఆఫర్

**– వడ్డీపై 50శాతం రాయితీ!**



**గిద్దలూరు : ప్రజలకు చేరువ**

గిద్దలూరు పట్టణ వాసులకు మరియు ఆస్తి పన్ను బకాయిదారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ ఊరటనిచ్చిందని మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబు తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏళ్ల తరబడి పేరుకుపోయిన ఇంటి పన్ను (ప్రాపర్టీ టాక్స్) బకాయిల మీద పడిన వడ్డీలో 50 శాతం రాయితీని కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఈ అద్భుత అవకాశాన్ని గిద్దలూరు పట్టణ ప్రజలు ఉపయోగించుకొని తమ బకాయిలను వెంటనే చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ రమణబాబు ప్రజలను కోరారు. ఈ రాయితీ పొందాలంటే పాత బకాయిలతో పాటు ప్రస్తుత ఏడాది పన్నును కలిపి ఒకేసారి చెల్లించాల్సి ఉంటుందని, ఈ నెల (మార్చి 31) లోపు చెల్లించే వారికి మాత్రమే ఈ వడ్డీ రాయితీ వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ ప్రత్యేక వడ్డీ రాయితీ సదుపాయం ఒక సువర్ణావకాశం అని, ప్రజలు చురుకుగా స్పందించి పన్నులు చెల్లించడం ద్వారా వడ్డీ భారాన్ని తగ్గించుకోవడమే కాకుండా, పట్టణ అభివృద్ధికి సహకరించిన వారవుతారన్నారు. గడువు ముగిసిన తర్వాత పూర్తి వడ్డీతో చెల్లించాల్సి ఉంటుంది కావున అప్పటి వరకు వేచి చూడకుండా పాత బకాయిలు చెల్లించాలని సూచించారు.

# నూతన దంపతులకు ఎమ్మెల్యే ఇంటూరి ఆశీర్వాదం



**కందుకూరు : ప్రజలకి చేరువ**

కందుకూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు కోట చిన్నయ్య, రాణి దంపతుల కుమారుడు వెంకట సాయి శ్రీకాంత్, ఆనందలేఖ వివాహం ఇటీవల జరిగింది. ఆ వేడుకకు హాజరుకాలేకపోయిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం వారి ఇంటికి స్వయంగా వెళ్లి, వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహం, చక్కా వెంకట కేశవరావు, కోటా కిషోర్ బాబు, కోట చిన్నయ్య, కాకుమాని ప్రవీణ్ కుమార్, కోట సురేంద్ర, గుర్రం పెదఅల్లూరయ్య, గుర్రం చిన్న అల్లూరయ్య, సూరం వెంకటసుబ్బయ్య, గుర్రం వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, గుర్రం శ్రీను, వెంకట్రావు, కోట శ్రీను, కోట వెంకటేశ్వర్లు, గుర్రం సుధాకర్, కోట లక్ష్మీనరసింహం,సుబ్బారావు, మాధవరావు, సామి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ వేలంపాటలో నారాయణస్వామి ఆదాయం రూ.19.94 లక్షలు

**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 17**



మండలంలోని కోవిలంపాడు పంచాయతీ పరిధిలో గల మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నారాయణస్వామి దేవస్థాన ఆవరణలో మంగళవారం ఆగిన దుకాణాల నిర్వహణ హక్కులకు బహిరంగ వేలంపాటలు నిర్వహించగా రూ. 19,94,100/- లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహ బాబు తెలిపారు ఈ వేలంపాటలను కందుకూరు డివిజన్ ఇన్స్పెక్టర్ జి.ఏ. సత్యనారాయణ మరియు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ సమక్షంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు మాట్లాడుతూ ఇటీవల వేలంపాటలో నిలిచిపోయిన దుకాణాలకు బహిరంగ వేలంపాటలు నిర్వహించగా కొబ్బరికాయలు మరియు పూజా ద్రవ్యాలు అమ్ముకొను హక్కు రూ. 7,30,000కు, ఫ్యాన్సీ ఐటమ్స్ అమ్ముకొను హక్కు రూ. 4,28,000కు, గ్యాస్ పొయ్యిలు అద్దెకు ఇచ్చుకొను హక్కు రూ. 3,15,000కు గాజులు అమ్ముకొను హక్కు రూ. 2,20,000కు, చిల్లర సరుకులు అమ్ముకొను హక్కు రూ. 2,30,000కు, పడి బియ్యం ప్రోగు చేసుకొను హక్కు రూ. 55,000కు, పాదరక్షలు భద్రపరుచుకొను హక్కు రూ. 10,100 కు హెచ్చు పాటదారులు పాడినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పాటదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# పిసి పల్లి జడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకం తనిఖీ





**పిసి పల్లి : ప్రజలకి చేరువ**

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం, పిసి పల్లి మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' అమలు తీరును మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం నాడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ?ఈ సందర్భంగా పిసి పల్లి మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులను కోరారు. ముఖ్యంగా భోజన తయారీలో పరిశుభ్రత పాటించాలని, పిల్లల ఆరోగ్య విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆశయం మేరకు నియోజకవర్గంలోని ఏ ఒక్క పాఠశాలలో కూడా భోజన నాణ్యత తగ్గకూడదని, నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని ఆయన తెలిపారు.?అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ ఉండేలా పిచ్చి రెడ్డి , మండల క్లస్టర్ పులి ప్రతాప్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కంచర్ల వెంగయ్య పాల్గొని పలు సూచనలు చేశారు.?ఈ తనిఖీ కార్యక్రమంలో నాయకులు పరిమి శర్మ, మూలే వెంకటేశ్వర్ రెడ్డి, గుంట గాని జోసెఫ్, సత్తెనపల్లి ప్రభు మరియు ఇతర పార్టీ కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రం పరిశీలన

**– రైతులకు అండగా ఉంటామన్న నేతలు**

**పెదచెర్లపల్లి : ప్రజలకి చేరువ**



? మండల కేంద్రంలోని సహకార సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కందుల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం స్థానిక నాయకులు మరియు సొసైటీ ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్ ఉండేల పిచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య మరియు మండల క్లస్టర్ పులి ప్రతాపరెడ్డి కేంద్రంలో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి కందులు తీసుకువచ్చిన రైతులతో వారు నేరుగా ముచ్చటించి, అక్కడ వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. తూకం వేసే సమయంలో మరియు నాణ్యత పరిశీలనలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అక్కడి సిబ్బందికి వారు ఆదేశాలు జారీ చేశారు.?ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, మద్దతు ధర పొంది ఆర్థికంగా బలోపేతం కావాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కంచర్ల వెంగయ్యతో పాటు పరిమి షర్మ, మూలే వెంకటేష్ రెడ్డి, గుంటగాని జోసెఫ్ ప్రభు తదితరులు పాల్గొని కొనుగోలు కేంద్రం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పంట విక్రయానికి వచ్చిన రైతులు కల్లూరి మాలకొండయ్య, వీరపనేని హరిబాబు, కుక్కపల్లి నరేష్, వేమూరి సురేష్ మరియు ఇతర రైతులు పాల్గొని తమకు అందుతున్న సదుపాయాల గురించి నాయకులకు వివరించారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు ఈ సందర్భంగా భరోసా కల్పించారు.

# ఇంటర్ తొలి సంవత్సరం పరీక్షలు విజయవంతంగా ముగింపు

**– ఉత్తమ ఫలితాలపై కెవియన్ఎల్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బోడ ప్రసాద్ ధీమా**

**– పరీక్షల ముగింపుతో విద్యార్థుల్లో ఆనందం**

**చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ**



ఇంటర్మీడియట్ తొలి సంవత్సరం పబ్లిక్ పరీక్షలు మంగళవారం విద్యార్థుల కేరింతల నడుమ విజయవంతంగా ముగిసినట్లు పొలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనర్సయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ కళాశాల ప్రధానోపాధ్యాయులు బోడా ప్రసాద్ సంతృప్తి వ్యక్తం చేశారు పరీక్షల ముగింపు సందర్భంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు ఆనందోత్సాహాలతో కనిపించారు. కొంతమంది విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు మరికొందరు మంచి ఫలితాలపై ఆశాభావం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బోడా ప్రసాద్ మాట్లాడుతూ, గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో అన్ని వసతులు కల్పించి పరీక్షల నిర్వహణలో సమన్వయంతో పనిచేసి విజయవంతంగా పూర్తి చేసిన చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, డిపార్ట్మెంట్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న ఫలితాల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తారని ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేశారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపు ఇచ్చిన శాసనసభ్యులు ముత్తుముల





**గిద్దలూరు : ప్రజలకి చేరువ**

గిద్దలూరు పట్టణంలో స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అందరూ సమిష్టిగా సన్నద్ధం కావాలని తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గ నాయకులకు పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి వివరించి , అమలు చేస్తున్న విధానాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని నాయకులకు సూచించారు. ప్రస్తుతం " రైతన్న – మీకోసం " అనే కార్యక్రమంలో భాగంగా ప్రతీ రైతు సంకేమం, పి.యం కిసాన్ నిధులు మంజూరు అయినది, లేనిది తెలుసుకొని ఏదైనా సాంకేతిక సమస్య ఉంటే వారికి తగిన సూచన చేసి అధికారుల దృష్టికి తీసుకోని వెళ్లాలి, త్వరితగతిన పూర్తి జరిగేలా చూడాలి అని నాయకులకు తెలిపారు తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ లు వైస్ చైర్మన్ లు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ , వైస్ చైర్మన్ లు , మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ లు, పట్టణ అధ్యక్షుడు , కౌన్సిలర్ లు, వార్డు ఇంచార్జ్, తదితర నాయకులు పాల్గొన్నారు.